క్లుప్తంగా

ఆత్మీయ కలయిక



కంచికచర్ల: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కంచికచర్ల మండల కన్వీనర్‌గా ఎన్నికైన బండి మల్లికార్జునరావు, జెడ్పీటీసీ సభ్యులు వేల్పుల ప్రశాంతి, ఎంపీపీ షేక్ మలక్‌బషీర్ తదితరులు బుధవారం ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్‌ను విజయవాడలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

దేవినేనికి శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఆపార్టీ నాయకులు మర్రి వరప్రసాద్, వేల్పుల రమేష్, పాపట్ల స్వామి, గుదే అక్కారావు, రాయల నరసింహారావు, గుదే సాంబశివరావు, తంగెళ్లమూడి రామారావు, కందుల అశోక్ తదితరులు ఉన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ



జగ్గయ్యపేటఅర్బన్: రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) నూతన సంవత్సర క్యాలెండర్‌ను, ఎస్ఎస్‌సీ మోడల్ పేపర్లను ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య ఆవిష్కరించారు. ఎస్టీయూ జగ్గయ్యపేట, వత్సవాయి మండల శాఖల ఆధ్వర్యంలో ఎస్టీయూ బృందం బుధవారం ఎమ్మెల్యే తాతయ్యను ఆయన నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ టీవీఎల్.నరసింహారావు, జిల్లా ఆర్థిక కార్యదర్శి ఎం.శ్రీహరి, జిల్లా అదనపు ప్రధానకార్యదర్శి కె.రామాంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు సీహెచ్.శ్రీనివాసరావు, జిల్లా సహాధ్యక్షులు పీడీవీ.ప్రసాదరావు, పేట పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు కె.రాజేంద్ర, జె.వెంకటేశ్వర్లు, అడిషినల్ సెక్రటరీ పి.సర్జనరావు, వత్సవాయి అధ్యక్షుడు పి.ఆనందకుమార్, జిల్లా ఆర్థిక కమిటీ సభ్యుడు జి.రవి పాల్గొన్నారు.

దుర్గమ్మ సన్నిధిలో భక్తుల రద్దీ

ఆర్జిత సేవలకు డిమాండ్



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో బుధవారం భక్తుల రద్దీ కనిపించింది. ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్దఎత్తున భక్తులు తరలివచ్చారు. తెల్లవారుజామున ఖడ్గమాలార్చన, శ్రీచక్రనవార్చన, లక్ష కుంకుమార్చన, చండీ హోమంతోపాటు శాంతి కళ్యాణాలను ఉభయదాతలు తమ నామగోత్రాలతో జరిపించుకున్నారు. మరోవైపున ఉదయం నుంచి భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో అమ్మవారి అంతరాలయ దర్శనాన్ని ఆలయ అధికారులు నిలిపివేశారు. సీఎం పర్యటన నేపథ్యంలో ఘాట్ రోడ్డుపైకి వాహనాలను అనుమతించలేదు. మరో వైపున మహామండపం లిఫ్ట, మెట్ల మార్గం ద్వారా వచ్చే భక్తులను 5వ అంతస్తు వరకు అనుమతించి అక్కడి నుంచి క్యూలైన్‌లోకి మళ్లించారు. దీంతో అన్ని క్యూలైన్లు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం ప్రారంభమైన భక్తుల రద్దీ మధ్యాహ్నం మూడు గంటల వరకు కొనసాగింది. సాయంత్రం అమ్మవారి పంచహారతుల సేవలోనూ నగరానికి చెందిన పలువురు ప్రముఖులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన న్యూ ఇయర్ సంబరాలు

నందిగామటౌన్: నందిగామ నియోజకవర్గ ప్రజలు నూతన సంవత్సర వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. యువత, మహిళలు, చిన్నారులు, ప్రజలంతా న్యూఇయర్ కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఇళ్ల ముంగిట నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ మహిళలు రంగులతో వేసిన రంగవల్లులు ఆకట్టుకున్నాయి. నందిగామలోని ఆర్‌సియం, సీఎస్ఐ, సెవెంత్ డే, పెంతెకొస్తు, గలీలియా తదితర చర్చిలతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లోని చర్చిలలో మంగళవారం అర్ధరాత్రి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.

నూతన వెలుగులు నిండాలి.. మాజీఎమ్మెల్యే జగన్‌మోహనరావు..

నూతన సంవత్సరం ప్రతిఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని నందిగామ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు ఆకాంక్షించారు. పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నూతన ఇయర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ జగన్‌మోహనరావు పార్టీనాయకులు, కార్యకర్తలతో కలిసి నూతన సంవత్సర కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీనాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలివచ్చిన డాక్టర్ జగన్‌మోహనరావుకు శుభాకాంక్షలు తెలియజేశారు. డాక్టర్ జగన్‌మోహనరావు మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.నూతన సంవత్సరంలో పార్టీ అభివృద్ధే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు నూతనోత్సాహంతో పని



నందిగామలో నాయకులతో కలిసి కేక్ కట్ చేస్తున్న డాక్టర్ జగన్‌మోహనరావు



పేటలో తన్నీరు నాగేశ్వరరావుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న నాయకులు

చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు మంచిచేసి ఓడిపోయాం తప్ప ప్రజలను మోసంచేసి ఓడిపోలేదని గుర్తుచేశారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తనహయాంలో దేశానికే ఆదర్శప్రాయమైన పాలన అందించారని గుర్తుచేశారు. రానున్న కాలంలో పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతిఒక్కరు పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్లు ఓర్సు లక్ష్మి, పాకాలపాటి కిరణ్, ఎంపీపీలు ఆకుల హనుమంతరావు, షేక్ మలక్ బషీర్, గుడేటి నాగమల్లేశ్వరి, జెడ్పీటీసీ సభ్యురాలు వేల్పుల ప్రశాంతి, జిల్లా కార్యదర్శి మంగునూరు కొండారెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చల్లా బ్రహ్మేశ్వరరావు, పట్టణ, మండల కన్వీనర్లు దొంతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, వేమా సురేష్‌బాబు, మంచాల చంద్రశేఖర్, బండి మల్లికార్జునరావు, ఆవుల రమేష్‌బాబు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కోటేరు ముత్తారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్లు మహ్మద్ మస్తాన్, వెలగపూడి వెంకటేశ్వరరావు, మార్త రజని, వైఎస్ఎన్ ప్రసాద్, శాఖమూరు వెంకటకుమారి, చిరుమామిళ్ల శ్రీనివాసరావు, నెలకుదిటి శివనాగేశ్వరరావు, కన్నెకంటి జీవరత్నం, పలువురు నాయకులు, పెద్దసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ కార్యాలయంలో..

పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొని కేక్‌కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయాశాఖల అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆమెకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

జగ్గయ్యపేట మండలంలో..

జగ్గయ్యపేట: మండలంలో నూతన సంవత్సర వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. మంగళవారం అర్ధరాత్రి యువత, మహిళలు, చిన్నారులు అనే తేడా లేకుండా కేరింతలు కొడుతూ నూతన సంవత్సర కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో సిబ్బంది కేక్ కట్ చేశారు. చిల్లకల్లు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో నితిన్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ తోట సూర్య శ్రీనివాస్, రెవెన్యూ కార్యాలయంలో ఇన్‌చార్జ్ తహసీల్దార్ మనోహర్, సబ్ ట్రెజరీ కార్యాలయంలో ఎస్టీవో ప్రఫుల్లకుమార్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణంలోని పలు వీధుల్లో కేకులు కట్ చేశారు.

పెనుగంచిప్రోలు మండలంలో..

పెనుగంచిప్రోలు: మండల ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మహిళలు ఇళ్లలోగిళ్లను రంగవల్లులతో అందంగా తీర్చిదిద్దారు. యువత కేకులు కట్‌చేసి సంబరాలు చేస్తున్నారు. యువకులు బైక్‌లపై సందడి చేశారు.. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, పలుసెంటర్లలో ప్రజాప్రతినిధులు కేక్‌లు కట్ చేసి నూతన సంవత్సరానికి ఆహ్వానం పలికారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వేల్పుల రవికుమార్‌ను పలువురు నాయకులు, కార్యకర్తలు ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కేక్‌లు కట్‌చేయటంతోపాటు స్వీట్లు పంపిణీ చేశారు.వేల్పుల మాట్లాడుతూ ఈనూతన సంవత్సరం మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి మంచి చేకూర్చాలని ఆకాంక్షించారు. ప్రజాసమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటం చేస్తామని పేర్కొన్నారు. పార్టీ మండలాధ్యక్షుడు కనకపూడి భాస్కరరావు, సర్పంచ్‌లు, వేల్పుల పద్మకుమారి, నక్కా కమల, నాయకులు బెజవాడ శ్రీనివాసరావు, సీహెచ్ శ్రీనివాసరావు, సుధాకర్ పాల్గొన్నారు.

వత్సవాయి మండలంలో..

వత్సవాయి: మండలంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. పలు గ్రామాల్లో యువకులు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. బాణాసంచా పేల్చుళ్లు, తీన్‌మార్ వాయిద్యాలతో సందడి చేశారు. గ్రామాల్లోని ఆలయాలు ప్రజలు పూజలు చేశారు. తహశీల్దార్ ఎస్.నరసింహారావు, ఎంపీడీవో రాంబాబు, ఎస్ఐ పి.ఉమామహేశ్వరరావు, ఎంఈవో ఎల్.నాగరాజులను ఆయాశాఖలకు చెందిన సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మండలానికి చెందిన సర్పంచులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, జగ్గయ్యపేటలోని పార్టీ కార్యాలయానికి తరలివెళ్లి నియోజకవర్గ ఇన్‌చార్జి తన్నీరు నాగేశ్వరరావును కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



వేల్పులకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు



పెనుగంచిప్రోలులో కేక్ కట్ చేస్తున్న చిన్నారులు



నందిగామలో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే జగన్‌మోహనరావు, నాయకులు



తన్నీరును కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న వత్సవాయి మండల నాయకులు



పేటలో కేక్ కట్‌చేస్తున్న యువత, చిన్నారులు

జగ్గయ్యపేటలో నూతన సంవత్సర సందడి



నెట్టెం శ్రీరఘురాంకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఎమ్మెల్యే తాతయ్య, రాఘవేంద్ర, కౌన్సిలర్లు

జగ్గయ్యపేటఅర్బన్: నూతన సంవత్సర వేడుకలను జగ్గయ్యపేట పట్టణంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మంగళవారం అర్ధరాత్రి 2గంటలు దాటగానే పట్టణంలో కొత్త సంవత్సర వేడుకల కోలాహలం మొదలైంది. పలు కూడళ్లలో యువకులు ఉత్సాహంగా టపాసులు కాలుస్తూ హంగామా చేశారు. బైక్ ర్యాలీలు నిర్వహించి సందడి చేశారు. మహిళలు తమ గృహాల ముందు 2025కు స్వాగతం అనే అక్షరాలను రంగవల్లులతో అందంగా తీర్చిదిద్దారు. చర్చిలలో ప్రార్ధనలు చేశారు. కేక్‌లు కట్‌చేసి నూతన సంవత్సరాన్ని స్వాగతించారు.

వైఎస్సార్ సీపీ కార్యాలయంలో..

కోదాడ రోడ్డులోని స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో న్యూ ఇయర్‌వేడుకలను నిర్వహించారు. ఈ నూతన సంవత్సరం నియోజకవర్గ ప్రజలందరికి మంచి జరగాలని ఆ భగవంతుని కోరుకున్నట్లు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. తన్నీరును కలిసి శుభాకాంక్షలు తెలిపేందుకు నియోజకవర్గవ్యాప్తంగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో ఈరోడ్డులో ట్రాఫిక్ స్తంభించింది.

కేకులు, పుష్పగుచ్చాలు, మొక్కలు, నోట్‌పుస్తకాలతో వందలాది మంది తరలివచ్చి తన్నీరు నాగేశ్వరరావు, పార్టీ నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పలువురు నేతలు గజమాలలు వేసి భారీ కేక్ కట్ చేశారు. పార్టీ పట్టణ, మూడు మండలాలు, ఏటిపట్టు గ్రామాల అధ్యక్షులు, పార్టీ వివిధ విభాగాల అధ్యక్షులు, కౌన్సిలర్లు, ఉద్యోగులు, వ్యాపార సంఘాల ప్రతినిధులు, పలుగ్రామాలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు, సొసైటీల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే తాతయ్య నివాసంలో...

ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్(తాతయ్య) నివాసంలో నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయా శాఖల అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో తరలివచ్చి ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కౌన్సిలర్లతో కలిసి ఎమ్మెల్యే తాతయ్య మాజీమంత్రి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు నెట్టెం శ్రీరఘురాం నివాసానికి వెళ్లి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా జనసేన జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను నివాసంలో నూతన సంవత్సరం వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పలువురు అధికారులు తరలివచ్చి ఉదయభానుకు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు

వీరులపాడు: నూతన సంవత్సర వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల ప్రజలు కేక్‌లు కట్‌చేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు.మండలంలోని పొన్నవరం గ్రేస్ బాప్టిస్ట్ చర్చిలో న్యూ ఇయర్ కేక్ కట్ చేశారు. పాస్టర్లు గొర్రెపాటి రత్నం, ఇమ్మానియేలు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ షోడగిరి రాజశ్రీ, షోడగిరి సతీష్, పెద్దసంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు. బోడవాడ, జమ్మవరం విచారణ పరిధిలోని పరిశుద్ధ లూర్థుమాత ఆలయంలో రెవ ఫాదర్ సాలే వినయ్‌కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు యాదాల సుజాత, నాయకులు నన్నెబోయిన తిరుమలరావు, యాదాల దాసు, కర్ల రాజు, కర్ల రాణి, పలువురు నాయకులు, క్రైస్తవులు పాల్గొన్నారు. మండలంలోని జగన్నాథపురంలోని నిత్య సహాయ మాత ఆలయంలో ఫాదర్ సుగుణరావు ఆధ్వర్యంలో మంగళవారం అర్ధరాత్రి నుంచి ప్రత్యేక ప్రార్ధనలు చేసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచ్ బండి విజయపాల్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జ్ఞానారెడ్డి, నరసింహారెడ్డి, బాలస్వామి, పలువురు నాయకులు, పెద్ద సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు.

కంచికచర్ల మండలంలో..



పొన్నవరం గ్రేస్ బాప్టిస్టు చర్చిలో కేక్ కట్ చేస్తున్న పాస్టర్లు, విశ్వాసులు



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న పాస్టర్ ప్రభుదాస్‌పాల్

కంచికచర్ల : న్యూ ఇయర్ సందర్భంగా కంచికచర్ల మండలంలోని ఆలయాలు, చర్చిలలో భక్తులు పూజలు ప్రార్ధనలు చేశారు. కంచికచర్లలోని సీఎస్ఐ, ఆర్సీఎం చర్చిలతోపాటు మండలంలోని చర్చిలలో విశ్వాసులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. న్యూ ఇయర్ కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. మంగళవారం అర్ధరాత్రి 12గంటలకు యువత రోడ్లపై కేరింతలు కొడుతూ, బైక్‌లు, కార్లలో తిరుగుతూ, బాణాసంచా కాల్చారు. కంచికచర్లలో రహదారి పక్కన ఏర్పాటు చేసిన ఫుడ్‌కోర్టుల వద్ద బిర్యానీ తినేందుకు యువకులు బారులు దీరారు.

తుప్పుపడుతున్న వాహనాలు



చిట్టడవిని తలపిస్తున్న వాహనాలు పార్కింగ్ చేసిన పశువుల సంత ప్రాంతం

పట్టించుకోని పోలీసు అధికారులు

జగ్గయ్యపేట: రోడ్డు ప్రమాదాలతోపాటు ఇసుక గంజాయి, రేషన్ బియ్యం, మద్యం అక్రమరవాణా తదితర కేసులకు సంబంధించి పోలీసులు స్వాధీనం చేసుకున్న వాహనాలు కొన్నేళ్లుగా తుప్పుపట్టిపోతున్నాయి. ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ మండలంలోని చిల్లకల్లు పోలీస్ స్టేషన్ పరిధిలోని వందల సంఖ్యలో వాహనాలు ఇలా మగ్గిపోతున్నాయి. కొన్నేళ్లుగా వివిధ కేసుల్లో 200లకు పైగా ద్విచక్రవాహనాలు, లారీలు, కార్లు పట్టుబడ్డాయి. దీంతో స్టేషన్ సమీపంలోని 65వ నంబరు జాతీయ రహదారి పక్కనున్న పశువుల సంతలో వీటిని పార్కింగ్ చేశారు. అయితే ఆయా కేసులు పరిష్కారానికి నోచుకోకపోవడంతో వాహనాలు తుప్పు పట్టి శిథిలావస్థకు చేరుతున్నాయి. ముఖ్యంగా పట్టుబడిన వాహనాలలో ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలు ఎక్కువగా ఉన్నాయి. పార్కింగ్ చేసిన చోట పిచ్చి చెట్లు పెరిగి చిట్టడవిని తలపిస్తున్నాయి. ఆయా కేసుల్లో విముక్తి లభించినా వాహనాలు పనికొచ్చేలా లేవనే గుసగుసలు జనం నుంచి వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి వాహనాలు దెబ్బతినకుండా తగిన చర్యలు తీసుకోవడంతోపాటు సకాలంలో బహిరంగ వేలం వేస్తే వాహనాలు నిరుపయోగంగా మారకుండా చూడవచ్చని పలువురు వాహనదారులు అభిప్రాయపడుతున్నారు. ఈ విషయంపై ఎస్ఐ తోట సూర్య శ్రీనివాస్‌ను వివరణ కోరగా వాహనాల బహిరంగ వేలం వ్యవహారం ఉన్నతాధికారుల పర్యవేక్షణలో కొనసాగుతుందన్నారు.



తుప్పుపట్టి పోతున్న వాహనాలు

నకిలీ విత్తనాలతో రైతులకు తీరని నష్టం

- 40శాతం కూడా రాని మొలకలు..
- ఆదుకోకుంటే ఆత్మహత్యలేనంటున్న రైతులు
- బాధ్యులపై చర్యలకు డిమాండ్

వీరులపాడు: నకిలీ విత్తనాలను నమ్మి మొక్కజొన్న రైతులు నష్టాలపాలైన ఘటన వీరులపాడు మండలంలోని దొడ్డదేవరపాడులో చోటు చేసుకుంది. అధిక దిగుబడులు వస్తాయంటూ తియ్యని మాటలతో నమ్మించి మోసం చేశారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పెట్టుబడి సాయం పేరుతో వల..

డిసెంబరులో పంట ప్రారంభ సమయంలో లెమగ్రీన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు గ్రామానికి వెచ్చి తమ కంపెనీ విత్తనాలను సాగుచేస్తే ఎకరాకు 30 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని... పెట్టుబడి సాయంగా రెండు దఫాలుగా



40శాతం కూడా మెలకలురాని మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న రైతు సంఘ నాయకులు

రూ.30వేలు, మూడు వేల విలువచేసే పురుగుమందులు అందిస్తామని... పంట చేతికి వచ్చిన తరువాత పెట్టిబడి సాయం పోను మిగిలిన నగదును రైతుల ఖాతాల్లో జమ చేస్తామని చెప్పటంతో గ్రామానికి చెందిన సరిమల్ల చిట్టిబాబు, తోట రంగారావు, వెంకటరావు 15ఎకరాల్లో సదరు కంపెనీ విత్తనాలతో మొక్కజొన్న సాగు చేపట్టారు.

మొలకలశాతం 40శాతంలోపే..

సదరు కంపెనీ విత్తనాలు నాటిన పొలంలో కేవలం 30 నుంచి 40 శాతం మేర మాత్రమే మొలకలు రాగా, విషయాన్ని కంపెనీ ప్రతినిధులకు తెలిపినా మాకు సంబంధం లేదని నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారని బాధిత రైతులు వాపోతున్నారు. భూమిలను కౌలుకు తీసుకుని సాగు చేపట్టామని కౌలుతో కలిసి ఎకరాకు రూ. 30వేలు పెట్టుబడి అయ్యిందని, ప్రభుత్వం స్పందించి సదరు కంపెనీ యాజమాన్యంపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని బాధిత రైతులు కోరుతున్నారు. రైతులు సాగుచేసిన పొలాలను రైతు సంఘ నాయకులు చాట్ల రవి, పల్లెకంటి బాబు పరిశీలించి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. నకిలీ విత్తనాలను అంటగట్టి రైతులను మోసం చేసిన లెమగ్రీన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కంపెనీ ప్రతినిధులు, యాజమాన్యంపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నకిలీ విత్తనాలతో మోసపోయాం..



ఈ ఏడాది ఏడు ఎకరాలలో మొక్కజొన్న సాగు చేపట్టాను. గ్రామానికి వచ్చిన లెమగ్రీన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధుల మాటలు నమ్మి మోసపోయాను. కంపెనీ విత్తనాలను నాటితే 30 నుంచి 40 శాతమే వరకే మొలకలు వచ్చాయి. ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలి.

–సరిమల్ల చిట్టిబాబు, రైతు

యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి..



నేను ఎనిమిది ఎకరాలలో మొక్కజొన్న సాగు చేపట్టాను. అధిక దిగుబడులు వస్తాయని చెప్పి నమ్మించారని తీరా నాటిన తరువాత మొలకలు రాలేదని అడిగితే తమకు సంబంధం లేదంటున్నారు. నమ్మించి మోసం చేసిన కంపెనీ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి.

–తోట రంగారావు, రైతు

శ్రీకృష్ణునికి పుష్పయాగం

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): భగవారాధనతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికితే శుభం కలుగుతుందని కూరపాటి చంద్రశేఖరరావు ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గానుగుల యుగంధరాచార్య అన్నారు. పాతబస్తీలోని పాఠశాలలో న్యూ ఇయర్‌కి ఆహ్వానం పలుకుతూ పాఠశాలలో శ్రీ కృష్ణ భగవానుడి విగ్రహానికి గులాబీ, చామంతి పుష్పాలతో శ్రీపుష్పయాగం నిర్వహించారు.

ఆకట్టుకున్న రంగవల్లులు



నందిగామలో న్యూ ఇయర్ శుభాకాంక్షలు చెబుతూ వేసిన ముగ్గు

నందిగామటౌన్/ పెనుగంచిప్రోలు: నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లోని ఆయా గ్రామాల్లో మహిళలు రంగవల్లులను అందంగా తీర్చిదిద్దారు. నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ రంగురంగులతో ముగ్గులు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. న్యూ ఇయర్ ముగ్గులతో వీధులన్నీ కళకళలాడాయి.